

దేశం కోసం చనిపోయిన వారు

ఎల్లకాలం బతికే ఉంటారు

- భగత్ సింగ్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 107 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (14-08-2022) | పేజీలు : 7





## పాలకులకు ప్రజల సమస్యలు కనిపించడం లేదా?

**- అధికారులు ప్రజల్లోకి రావాలని జనసేన డిమాండ్**

**- ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలకు సిద్ధం**

**- గోనెగండ్లలో జనంలోకి - జనసేన**


**- ఎమ్మిగనూరు జనసేన నాయకులు**



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న పాలకులకు మాత్రం కనిపించడం లేదని జనసేన పార్టీ ప్రజలకు అండగా నిలిచి బలమైన పోరాటాలు చేయుటకు సిద్ధం కావాలని ఎమ్మిగ నూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ పిలుపు మేరకు మండల కేంద్రమైన గోనెగండ్లలో జనసేన నాయకులు గానిగ బాషా, ఖాసీం సాహెబ్, మాలిక్, ఆధ్వర్యంలో సోమవారం జనంలోకి జనసేన కార్యక్రమన్ని నిర్వహించారు. గోనె గండ్ల మేజర్ గ్రామ పంచాయితీలో నిధుల కొరత కారణంతో ఎటువంటి అభివృద్ధి పనులు జరగడం లేదని ప్రజలకు త్రాగునీటి కష్టాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, ప్రధాన విధుల్లో వర్షపు నీరు నిలిచి చిత్తడి చిత్తడిగా మారి కాలినడకన వెళ్లలేని పరిస్థితులు నెలకొని ఉన్నాయని పాలకులు ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమస్యలపై స్పందించని పాలకులు ప్రజా ఆగ్రహానికి గురికాక ముందే సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు. విడతల వారిగా జనసేన పార్టీ ప్రజల్లోకి వెళ్లి సమస్యలను గుర్తించి ప్రజలకు న్యాయం చేయాలని కోరినా కనీసం అటు వైపు సమస్యలను చూసి ప్రజలకు ఎటువంటి హామీ ఇవ్వడానికి కూడా ముం దుకు రాని పదవులు ఎందుకని ప్రశ్నించారు. అధికారుల తీరుకు నిరసనగా వారిని నిద్రలేపే కార్యక్రమాన్ని ఉధృతంగా చేయుటకు సిద్ధంగా ఉన్నామని బల మైన మార్పు యువతతోనే సాధ్యమని రాజకీయాల్లో ప్రజాసేవా కోసమని ప్రజ లను మభ్యపెట్టి రాజకీయ ఉద్యోగాలు చేసే నాయకులను గట్టిగా బుద్ధి చెప్ప డానికి యువత రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. దేశానికి పట్టు కొమ్మలైన పల్లెల్లో అభివృద్ధి జాడ లేదని గ్రామీణాప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యల సాధన కోసం జనసేన చేస్తున్న పోరాటంలో యువత భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాబాష, షఫీ, దూద్ పిరా, అలీ బాషా, మధు, బడేసావలి, సాధిక్, ఖాజా హుస్సేన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్య నాయుడు రాజకీయ మేధావి

## జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్





**అమరావతి, (జనస్వరం) :** 'విశ్రాంతి తీసుకుంటే నాకు అలసట కలుగుతుంది' ఈ మాటలు చాలు ఆయన గురించి మనం అర్ధం చేసుకోవడానికి.. ఆయనే తెలుగుతనం మూర్తీ భవించిన రాజకీయ బాటసారి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ సందర్భాన అధికార వీడ్కోలు సభలో ఆయన చెప్పిన మాటలు ప్రతి ఒక్కరినీ చైతన్యపరుస్తాయని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. వెంకయ్య నాయుడుని రాజకీయ బాటసారిగా ఎందుకు అభివర్ణించానంటే.. విద్యార్ధి దశలోనే రాజకీయాలలో ప్రవేశించి, అత్యవసర పరిస్థితిని ఎదిరించి, ఆరు నెలలపాటు జైలు జీవితం మొదలుకుని ఇప్పటి ఉప రాష్ట్రపతి పదవి వరకు ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎన్నో మలుపులు, మరెన్నో అనుభూతులు ఉన్నాయన్నారు. అయిదు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఏ పదవీ లేకుండా ఆయన ఎప్పుడూ లేరు. ఆయన రాజకీయ మేధావి. ఇటు శాసన సభ, అటు రాజ్యసభలలో ఆయన చేసిన ప్రసంగాలు ప్రతీ ఒక్కరిని ఆలోచింప చేశాయని తెలిపారు. రాజ్యసభ చైర్మన్ గా ఆయన సభను నడిపిన తీరు బహుదా ప్రశంసనీయమన్నారు. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలపై వెంకయ్య నాయుడుకి ఉన్న పట్టు, వాగ్ధాటి ప్రతి ఒక్కరినీ సమ్మోహనపరుస్తాయన్నారు. "ఉప రాష్ట్రపతి కంటే ఉపాపతిగా ఉండడమే నాకు ఆనందం" వంటి ఆయన చమత్కారాలు, భాషా విరుపులు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు. అటు పార్టీ పదవైనా ఇటు రాజ్యాంగ పదవైనా వాటికి వన్నెలు దిద్దడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఇలా.. ఆయన గురించి ఎంత చెప్పినా కొంత మిగిలే ఉంటుందన్నారు. ఆయనను నేను అరుదుగానే కలిసినప్పటికీ కలిసిన ప్రతిసారి ఆయన ఇచ్చే సలహాలు నా రాజకీయ ప్రయాణానికి ఉపయుక్తంగా ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాలన్నా, తెలుగు భాషన్నా ఆయనకున్న మక్కువ ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని తెలిపారు. వెంకయ్య నాయుడు తెలుగు బిడ్డగా జన్మించడం తెలుగువారికి గర్వకారణమని ఆయన అన్నారు. ఉప రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసి ప్రజలతో మమేకం కావటానికి సమాయత్తమవుతున్న తరుణంలో వెంకయ్య నాయుడు హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ఆ భగవంతుడు సుసంపన్నమైన ఆరోగ్యాన్ని, దీర్ఘాయుష్షును, విశ్రాంతి అవసరమవ్వని జీవితాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.


## మాజీ మంత్రి అనిల్ మాటలు వినీ వినీ ప్రజలు విసుగెత్తిపోయారు

## జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట నిర్విరామంగా 86వ రోజున 51వ డివిజన్ రైల్వే ఫీడర్స్ రోడ్డు ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ మూడేళ్ళ జలవనరుల శాఖామంత్రిగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్ తన సొంత నియోజకవర్గమైన నెల్లూరు సిటీలో దశాబ్ద

**వివరాలు 4 లో ...**



# స్త్రీ శక్తి

## ఎడిటోరియల్

మన భారతదేశంలో స్త్రీలు శక్తి స్వరూపిణులుగా భావిస్తారు. దేశాభివృద్ధికి స్త్రీలు ప్రతక్ష్యంగా, పరోక్షంగా నిలబడుతున్నారు. మనదేశంలో ముఖ్యంగా స్త్రీలు సాధిస్తున్న విజయాలు కోకొల్లలు. యువతను సక్రమ మార్గంలో నడిపించాలన్నా, విద్యాబుద్ధులు నేర్పాలన్నా స్త్రీ పాత్ర ప్రధానమైనది. నేటి సమాజంలో ప్రతి రంగంలో స్త్రీలు ఉన్నత పదవులు అధిరోహిస్తున్నారు. చదువుల్లో ఉత్తీర్ణత స్త్రీలదే పై చేయి. విధి నిర్వహణలో ఎంతో ధైర్య సాహసాలు చూపుతున్నారు. అంగన్వాడీ నుంచి అంతరిక్షం వరకూ అన్నిచోట్ల ఎంతో సహనంతో పనిలో నాణ్యత, చాకచక్యం కనబరుస్తున్నారు. దేశవిదేశాల్లో ఉన్నత చదువులు చదివి, అక్కడ ఉద్యోగాలు చేస్తూ, కొందరు వారి చదువును మన దేశానికే ఉపయోగిస్తూ స్వదేశంలో స్థిరపడ్డారు. అన్నింటిలో ముందుకు పోతున్న స్త్రీలు, సమాజంలో పెరిగే చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు. మత్తు పదార్థాలకు, స్వార్థపూరిత వ్యామోహాలకు ఆకర్షితులు అవుతున్నారు. స్వేచ్ఛ కోసం కొందరు జీవనం సాగిస్తుంటే, స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుంటున్నారు. స్త్రీ లు తమ శక్తిని తెలుసుకుని, తమ శక్తితో దేశాన్ని, కుటుంబాన్ని, సంస్థలను ఉత్తమ స్థాయిలో నిలబెట్టవచ్చు. ఆడది అబల కాదు సబల అని నిరూపిస్తూనే వుండాలి.

**ఇంటిలో స్త్రీ పాత్ర :**

స్త్రీ ఇంటిలో ఆదిపరాశక్తి లాగా అందరికీ అన్నీ విధాలుగా సహాయపడాలి. అందరికీ భాధ్యతలు నేర్పించాలి. క్రమశిక్షణ, సాంప్రదాయం, సంస్కారం నేర్పాలి. ఇంటిలో వున్న ఆడవాళ్ళు వంటిల్లు మాత్రమే ప్రపంచం కాదు, ఇంటి పనులు చెయ్యటం మాత్రమే బాధ్యత కాదు. ఇంటిలో వాళ్ళకి బాధ్యతగా వుండటం కూడా నేర్పాలి. స్త్రీలు ఇంటిలో వారి ఆరోగ్యం చూసుకోవడం కాదు, తమ ఆరోగ్యాన్ని శ్రద్ధ వహించాలి.

**"ఇల్లాలే ఇంటికి దీపం.**
**ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు"**

ఖాళీ సమయాల్లో చేతి వృత్తులు, కుట్టులు నేర్చుకుంటే, ఉపాధి కోసం కాకపోయినా, ఆపద వస్తే అవే ఆధారం అవుతాయి. చదువుకున్న గృహిణులు పుస్తకాలు చదువుతూ వుండాలి. మంచి విషయాలు, జ్ఞానాన్ని ఇచ్చే వీడియోలు చూస్తూ, వాటిల్లోని విషయాలను కుటుంబంతో పంచుకుంటూ, వాళ్ళు చెప్పే విషయాలు తెలుసుకుంటూ, ప్రపంచాన్ని ఇంటిలోనే తెలుసుకునే వాతావరణాన్ని సృష్టించుకోవాలి. ఇంటి ఇల్లాలు, దేశానికి రైతు ఎంతో ముఖ్యమైన పాత్రలు. దేశానికి రైతు రాజు అయితే, ఇంటికి ఇల్లాలే రైతు. ఇంటిలో వుండే గృహిణులు ధాన్యం పడించిన రైతు లాంటివారు. ధాన్యం లేనిదే రోజు గడవదు. ఇంటిలో స్త్రీ భాధ్యతగా వుంటే, ఆ ఇల్లు ధాన్యాగారమే.

**ఉద్యోగం/వ్యాపారం చేసే గృహిణి/స్త్రీ పాత్ర :**

ఉద్యోగం, వ్యాపారం చేసే స్త్రీలు అపరకాళీలుగా, ధైర్యంతో, సాహసంతో, సహనంతో, ఏ పరిస్థితులైనా ఎదుర్కొనే శక్తిని గుండెల్లో నింపుకుని, సమాజం ముందు దృఢంగా నిలబడాలి. గృహిణులు ధాన్యం పండించే రైతు లాంటివారు. బయట ఉద్యోగం, వ్యాపారం చేసే ఇల్లాలు నిత్యావసరపు వస్తువులు, కూరగాయలు పండించే రైతు వంటివారు. ధాన్యం ఎంత అవసరమో, నిత్యావసర వస్తువులు, కూరగాయలు అంతే అవసరం. ఉద్యోగం, వ్యాపారం చేసే స్త్రీల పాత్ర కూడా సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అందరూ ముఖ్యమే. అందరి పాత్ర ముఖ్యమైనవే. అటువంటి బాధ్యత వున్నవారు, ఆత్మస్థైర్యంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యానికి మించిన ఆర్థిక సంపద లేదు. ఆర్థికంగా నిలబడాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. మనోధైర్యానికి ఖచ్చితంగా ధ్యానం, యోగా, వ్యాయామంలో ఒకటైన మీ దినచర్యలో భాగం చేసుకోవాలి. ఉద్యోగానికి సంబంధించి, వ్యాపారానికి సంబంధించి జ్ఞానాన్ని, మెళుకువలు నేర్చుకోవాలి. ఉద్యోగంలో, వ్యాపారంలో నైపుణ్యత, క్రమ శిక్షణతో మెలగాలి. ఎక్కడ వున్నా మర్యాద అందుకునేలాగా స్త్రీలు వ్యవహరించాలి. వృత్తిలో ఎందులోనూ తక్కువ కాదు అన్నట్టు నిరూపించుకోవాలి. విలువలతో కూడిన నడవడిక సంస్థకు, కుటుంబానికి, దేశానికి గౌరవం తెస్తాయి. చదువుకునే అమ్మాయిలు, అర్థిక స్వాతంత్రం వచ్చి, కొన్ని దుష్ప్రభావాలకు, వ్యసనాలకు, లోనవుతున్నారు. స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుంటున్నారు. చదువుకునే అమ్మాయిలు ఇంటిలో అందరితో కలిసి ప్రేమ ఆప్యాయతతో మెలగాలి. క్రమశిక్షణ, సంస్కారాలతో చదివిన చదువు రేపు నలుగురిలో ఉన్నతంగా నిలబెడుతుంది. ఇంటిలో బాధ్యతగా వుండటం, చదువులో చక్కని ప్రతిభ కనబరచడం బంధువులు సన్నిహితులతో కలివిడిగా మెలగడం చెయ్యాలి. ఆర్థిక స్థోమత కలిగిన స్త్రీలు, అమ్మాయిలు తమ బాధ్యతగా కొందరి చదవులకు సహాయం చేస్తే, ఇంకొందరిని అర్థికంగా నిలబెట్టినవారు అవుతారు. పెళ్లి కాని యువతులు తమ అందాలను హరించే మోసపూరిత అబ్బాయిల వలలో పడకుండా, మిమ్మల్ని మీరు దృఢంగా, పవిత్రంగా వుంచుకోవాలని గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. స్వేచ్ఛ ఇద్దరికీ సమానమే అయినా, దానికి ఫలితం మాత్రం అనుభవించాల్సింది స్త్రీలే కాబట్టి, స్వీయ నియంత్రణ ఎప్పటికీ స్త్రీలకు కావాలి. అదే రక్షణ.

**సామాజిక మాధ్యమంలో స్త్రీ పాత్ర :**

నేటి పరుగులు తీస్తున్న ప్రపంచంలో సామాజిక మాధ్యమాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. అందులో చిన్నా, పెద్దా, తేడా లేదు. ఆడ, మగ బేధము లేదు. అందరూ వాడుతున్నారు. భారతదేశంలో స్త్రీలు అంటే పూజనీయులు. కానీ, నేటి మాధ్యమాలలో స్త్రీలను వారు వ్యాఖ్యానించే పదజాలం చూస్తే చాలా భాధకరంగా, అనైతికంగా వుంటున్నాయి. ఒకరు అసభ్య పదజాలం ఉపయోగిస్తే, నివారించటం రావాలి. స్త్రీలకు ఇక్కడ ఖచ్చితంగా సహనం, సభ్యత, సంస్కారం కాస్త ఎక్కువే వుండాలి. మృగాళ్ళను ఎదిరించాలంటే.. ఒక విషయాన్ని అభిప్రాయాన్ని ఎవరైనా వ్యక్తపరచవచ్చు, కానీ, దానిని వాడే పదజాలమే మన వ్యక్తిత్వాన్ని చూపిస్తుంది. "వాగ్భుషణం భూషణం" సామాజిక మాధ్యమాల్లో మంచి విషయాలను తెలుసుకోవడం. మంచి విషయాలను పంచడం. మాధ్యమాలను మంచి పద్ధతిలో ఉపయోగించుకోవడం, అందరికీ ఉపయోగపడే సమాచారం పంచడం, మంచి జ్ఞానం పంచుకుంటూ, ఇలాంటి మాధ్యమాలను ఎంతో సక్రమంగా ఉపయోగించవచ్చు. మనం ఎక్కడ వున్నాం అనేది కాదు. ఏం చేస్తున్నామో అదే మనం అని ఖచ్చితంగా తెలుసుకోవాలి. స్త్రీగా పుట్టినందుకు సంతోషించు, ఒకరితో సంస్కారంగా ప్రవర్తిస్తున్నందుకు గర్వించు.

**స్త్రీ అమ్మ పాత్రలో :**

అమ్మ కుటుంబంలో అత్యుత్తమ పాత్ర. అందరినీ ఒక బంధంగా కలిపి వుంచుతుంది. పిల్లలు అందరికన్నా ఎక్కువ దగ్గరగా, తనదిగా అనుకునే మనిషి ముందు అమ్మ తరువాతే మిగిలినవారు. అలాంటి బంధాన్ని, చిన్నప్పటి నుంచి అమ్మగా పిల్లలను పెంచే విధానమే, పిల్లలు పెరిగి ఒక వ్యక్తిత్వాన్ని అలవరుచుకుంటారు. పిల్లలు పెంపకంలో అమ్మ పాత్ర స్త్రీ జీవితంలో అత్యుత్తమైనది, అమూల్యమైనది. ఆడపిల్లల పెంపకంలో బయట ప్రపంచాన్ని ఎలా ఎదుర్కోవాలి. ధైర్యంగా, ఆత్మాభిమానంతో, సఖ్యతగా వుండటం నేర్పాలి. మగపిల్లలకు ఇంటిలో, బయట స్త్రీలతో ఎలా ప్రవర్తించాలి, ఎంత మర్యాదగా వ్యవహరించాలి, స్త్రీని వేరే దృష్టితో చూడకూడదు అనే ఆలోచనలు నింపాలి. ఒక పిల్ల, ఇద్దరు, ముగ్గురు, ఎంతమంది పిల్లలని పెంచినా, వారు వంశాన్ని నిలబడటానికి, మన కుటుంబంతో సఖ్యత వుండటం మాత్రమే కాదు. సమాజంలో పౌరులుగా, సమాజ అభివృద్ధిలో భాగంగా వుండాలి అనే ఆలోచనలతో పెంచాలి. రేపటి పౌరుల్లాగా పెంచాలి. స్త్రీ అయినా అమ్మ కుటుంబంలో ఒక పవర్ గ్రిడ్ లాగా వుండాలి. అందరిలో ఉత్సాహాన్ని, వెలుగులను పెంచే విధంగా వుండాలి.

**"నువ్వు ఒకరిని పుట్టించ గలవు. ఒకరిని తీర్చిదిద్దగలవు.**
**నీలో శక్తిని ఎందరికైనా, పంచగలవు. అందరికీ నీవే**
**దిక్సూచీ, మార్గదర్శిగా నిలబడగలవు."**

**స్త్రీ సమాజంలో పోషించాల్సిన పాత్ర :**

స్త్రీకి స్వతహాగా సహన, కరుణ, దయ, ప్రేమ, మెండుగా వుంటాయి. కానీ, నేటి సమాజంలో కొంత శాతం అసహనం, చంచలత్వం, కుటిలబుద్ధి స్త్రీ మనసులో వ్యాపిస్తున్నాయి. వాటిని నివారించుకోవడానికి, నిర్మూలించుకోవటానికి మనసును అధీనంలో వుంచుకోవటానికి స్త్రీలు అహంకారంతో కాకుండా, ఆలోచించి తీసుకోవాలి. అర్థికంగా బలంగా వున్నప్పుడే ఆలోచనలు పలువిధాలుగా పోతుంది. అలా మనసు పక్కదారి పట్టకుండా, కొందరికి అర్థికంగా ఆదుకోవటం, మంచి విషయాలు, జ్ఞానాన్ని పెంచుకుని, నలుగురికి పంచటం, నలుగురితో మెలగడం, చుట్టూ వున్నవారితో సఖ్యతగా, వారి బాగోగులు చూడటం అలాంటివి చెయ్యాలి.

**చట్టసభల్లో స్త్రీ పాత్ర :**

స్త్రీలు చట్టసభల్లో ఎంత ఎక్కువ శాతం వుంటే, అంత ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది. స్త్రీ తన సహజమైన గుణాలు ప్రేమ, వాత్సల్యం, నిస్వార్థం, సహనం, కార్యనిర్వహణ, చిత్తశుద్ధి, క్రమశిక్షణను వదిలి పెట్టకుండా వుండాలి. స్త్రీల వల్ల రాజ్యాలు కూలిపోయాయి. స్త్రీలు రాజ్యాలు ఏలారు. స్త్రీలకు వున్న గొప్ప శక్తి, వారు అనుకున్నది జరిగేలాగా చేస్తారు. అటువంటి గొప్ప శక్తివంతులు దేశాభివృద్ధి జరగాలని పదవి కాంక్ష లేకుండా, సేవా భావంతో, బాధ్యతలను నిర్వర్తిస్తే, దేశం బాగుపడటం ఖాయం. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు ప్రత్యక్షమవుతారు. స్త్రీ శక్తి, ఒక మహెూన్నతమైన శక్తి. సమాజాన్ని, యువతను మేలుకొలిపే శక్తి స్త్రీలో వుంది.

**స్త్రీగా నీ పాత్ర విలువ తెలుసుకో :**


స్త్రీ గా తక్కువని ఎవరు అన్నా, ఒప్పుకోకు. నిన్ను నువ్వు తక్కువ అనుకోకు. ఒకరికి నువ్వు బానిస కాదు. ఒకరిని బానిసగా చూడకు. అమ్మతనాన్ని నింపుకుని, ఆదర్శంగా అందరి ముందూ నిలబడాలి. ఒకటి గుర్తుపెట్టుకో పరిస్థితులు నిన్ను కట్టి పడెయ్యావు, నువ్వే పరిస్థితులకు కట్టుబడిపోతున్నావు. కలలు కనే స్వేచ్ఛ నీకు వుంది. వాటిని తీర్చుకోవాల్సిన బాధ్యత నీదే. కష్టాన్ని ఇష్టంగా చేసుకోవాలి. కలలను సాకారం చేసుకోవాలి. స్త్రీ శక్తి అనంత విశ్వంలో నిండిపోయిన శక్తితో సమానం.

**నారీ శిరోమణులరా ! మేలుకోండి.!**

మీలోని అనంతశక్తిని దేశాభివృద్ధికి ధారపోయ్యండి. మీ ఆదర్శాలను, ఆశయాలను, నెరవేర్చుకోండి. దశ దిశల స్త్రీ శక్తిని వ్యాప్తి చెయ్యండి.

**మీ ఆయుధం, మీ శక్తి... స్వస్తి.!**

#Written BY
రాధికా బడేటి
ట్విట్టర్ ఐడి : @BTelugammayi



# చిల్లపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వైసీపీ, టీడీపీల నుంచి చేరికలు



**మంగళగిరి, (జనస్వరం) :** మంగళగిరి నియోజక వర్గ జనసేన పార్టీ కార్యాలయంలో తాడేపల్లి మండలంలోని పెనమాక గ్రామం నుంచి పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు ద్వారా మంగళగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పలువురు జనసేన పార్టీలోకి చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెనుమాక జనసైనికులు మాట్లాడుతూ వైసీపీ - టీడీపీ నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో చేరామని, పార్టీ బలోపేతానికి మా వంతు కృషి చేస్తామని మనస్ఫూర్తిగా తెలియజేశారు. పెనుమాక గ్రామ నాయకులు బీ.బాబురావు శ్యామ్ ల ఆధ్వర్యంలో ఎస్కే.భాష, బీ.శివగోపాలం, కే.జంపారావు, ఎం.సురేష్, కే.కృష్ణ, సీహెచ్.రోశయ్య, పీ.ఈసా, ఏ.స్వామి, అశోక్, బీ.మేరి బాబు తదితరులు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శి జంజనం సాంబ శివరావు, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు దాసరి శివ నాగేంద్రం, మంగళగిరి-తాడేపల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్ వెంకట మారుతీ రావు, మంగళగిరి మండల అధ్య క్షుడు వాసా శ్రీనివాసరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చిట్టెం అవినాష్, యర్రపాలెం గ్రామ జనసేన నాయకులు సుందరయ్య, మంగళగిరి మండల జనసేన పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాయి నందన్, తాడేపల్లి పట్టణ జనసేన పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకల సాయి, చంద్రశేఖర్, రత్నాల చెరువు జనసైనికులు కమేష్, గోపి, శివ చీరాల జనసైనికులు కర్ణ కిరణ్ తేజ, పసుపులేటి సాయి, దేవన సంతోష్, బాల గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలోకి చేరికలు



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గం 50వ డివిజన్ సంతపేటలోని పలువురు సుబ్బు ఆధ్వర్యంలో అలేఖ్య, రాము, పద్మ తదితరులు జనసేన పార్టీలోకి చేరారు. జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్, సిటీ ఇంఛార్జ్ సుజయ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ డివిజన్ నుంచి ఎక్కువ శాతం ప్రజారాజ్యం పార్టీ ఎప్పుడు ఓట్లు వచ్చిన సంగతి గుర్తు చేసుకుని రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేసుకునే విధంగా జనసేన పార్టీ విధివిధానాలను కళ్యాణ్ ఆశయాలను ప్రతి గడపకు తీసుకెళ్లే విధంగా కార్యకర్తలు పనిచేయాలని జిల్లా అధ్యక్షులు కోరారు.

## సూళ్లూరుపేటలో గడప గడపకి పవనన్న ప్రజాబాట



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** నియోజకవర్గంలో 4వ రోజు ఓజిలి మండలం బండారుగుంట అగ్రహారం, పల్లెంపడు గ్రామాల్లో సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంజని పుత్రుని ఆశీర్వాదంతో, జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామస్తుల సహకారంతో పవనన్న ప్రజాబాట అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకి వెళ్లి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేసుకుంటే మన సమస్యలు తీరుతాయని కరపత్రాలు పంచి గ్రామస్తులను కోరారు. మార్పు కోరుకుంటన్న గ్రామస్తులు పవనన్నతోనే ఆ మార్పు సాధ్యమని నమ్ముతున్నారు. పల్లెంపడు చెరువులో చేపలు పెంపకం కొరకు రసాయనాలు కలపడం వలన చుట్టుపక్కల భూగర్భ జలాలు కలిషితమై త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు ఉయ్యాల ప్రవీణ్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓజిలి మండలాధ్యక్షుడు యర్రమాక గోపి, ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గురుప్రసాద్, పుచ్చకాట్ల ప్రశాంత్ యాదవ్, గురుకుమార్, నవీన్, ప్రసాద్, అశోక్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## భీమయ్యను చంపిన వారికి జీవిత ఖైదీలుగా శిక్ష పడాలి

**- అప్పుడే చట్టం మీద నమ్మకం కలుగుతుంది**

**- మర్డర్ లు చేసే వారికీ వంత పాడే సంస్కృతి పోవాలి**

**- ఎస్పీని కలిసి వినతిపత్రం అందించిన జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న**



**తిరుపతి, (జనస్వరం) :** తిరుపతి ఎస్పీని గంగాధర నెల్లూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు న్యాయం న్యాయం జరగాలని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా కఠినాతి కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్వేటి నగరం మండలం గాజంకి గ్రామ వాసి పద్మావతి పురంలో తాత్కాలికంగా నివాసమున్న భీమయ్యను చంపి, ఉరికి వేలాడదీసిన భార్యను, అత్తను, బావమరిదిని, మరదలి భర్తను విచారించి, వారికి జీవిత ఖైదీలుగా శిక్ష వేయాల్సిందిగా, అప్పుడే చట్టం పట్ల గౌరవం పెరుగుతుందని, అభాగ్యులైన వారికీ న్యాయం జరుగుతుందని, దీనికి ప్రత్యక్ష సాక్షిగా ఉన్న భీమయ్య కుమార్తె కోకిలను విచారించి వారిమీద చర్యలకు ఉపక్రమించాలని, మర్డర్ లు చేసే వారికీ వంత పాడే సంస్కృతి పోవాలని తెలియజేశారు. భీమయ్య తమ్ముడితో కలిసి తిరుపతి జిల్లా ఎస్పీని కలిసి స్పందనలో తెలియజేశారు.

## ఇంటిఇంటికి జనసేన

**విజయనగరం, (జనస్వరం) :** ఇంటి ఇంటికి జనసేన కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా, చీపురుపల్లి నియోజకవర్గం ఎస్.ఎస్.ఆర్. పేట గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్ర రాజు, జిల్లా నాయకులు ఆదాడ మోహనరావు, వంక నరసింగరావు ప్రతీ ఇంటిఇంటికి వెళ్లి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపడుతున్న రైతుభరోసా ఆర్థిక సాయం కోసం, ప్రజలపక్షాన చేస్తున్న ఉద్యమాలు, వివిధ ప్రజాసమస్యలపై గళమెత్తిన తీరును వివరిస్తూ స్థానిక సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టిలో పెట్టి, వాటి పరిష్కారం దిశగా, ప్రజలకు అండగా ముందుకెళ్తామని తెలిపారు.



## కొప్పరవలసలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ



**రాజాం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళటం కోసం రాజాం నియోజకవర్గం, వంగర మండలం, కొప్పరవలస గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణతో పాటుగా గ్రామ పర్యటన చేస్తూ బహిరంగ సభ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రాజాం నియో జకవర్గ జనసేన నాయుకులు ఎన్ని రాజు వచ్చి జనసేన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజలను రకరకాల పథకాలు పేరు చెప్పి మభ్యపెడుతున్నారని, ఇటువంటి తిరోగమన కాలంలో ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్‌ని సీఎం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలను, జనసైనికులను కోరారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జనసేన జానీ, కిరణ్, అప్పలనాయుడు, అన్నం నాయుడు, శ్యామ్, రమేష్, యోగి, శ్రీను, కొప్పరవలస జనసైని కులు తదితరులు పాల్గొన్నారు.

# నారీస్వరం

## రైతులపై చిన్న చూపా..?

వ్యవసాయాన్ని నమ్ముకొని అనుక్షణం శ్రమించే రైతులు ఉండబట్టే జీవనాధారమైన ఆహారం లభిస్తోంది. అన్నదాతలు అలుపెరుగని శ్రమజీవులుగా నిరంతరం యుద్ధం చేస్తూ మనకు ఆహారాన్ని అందిస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మాత్రం రైతులను చిన్న చూపు చూస్తున్నాయి, నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ప్రభుత్వ విధానాలు రైతాంగానికి ఉపయోగపడట్లేదు, సంక్షోభం వైపు దారి తీస్తున్న వ్యవసాయ రంగాన్ని ఆర్ధికంగా ఆదుకోవాలి కష్టం చేసేది రైతు, లాభ నష్టాల బాధ్యత కూడా రైతు కే. ఇన్ని దాటుకుని ముందుకు వెళుతుంటే ప్రకృతి కన్నెర్ర చేస్తే తట్టుకోవాలి, ప్రకృతి విపత్తుల ద్వారా జరిగే విధ్వంసం చూస్తూ ప్రేక్షక పాత్ర వహించాలి. వ్యవసాయ రంగానికి అతి పెద్ద వరం ప్రకృతే, శాపం కూడా ప్రకృతి వల్లే. వాతావరణం అనుకూలంగా ఉండి ప్రకృతి ప్రకోపానికి గురి కాకుండా ఉంటే రైతుల కష్టాన్ని తమ ప్రభుత్వ ఘనతగా చెప్పుకునే ప్రభుత్వాలు , రైతాంగానికి నష్టం జరిగితే అది ప్రకృతి వల్ల జరిగిన సహజ నష్టంగా, లేదా గత ప్రభుత్వ వైఫల్యాలుగా చెపుతూ విషయాన్ని దాటవేసి ప్రభుత్వం పక్కకి తప్పుకుంటున్నది. ప్రకృతిని నిలువరించటం, సహజ వాతావరణ మార్పులను అడ్డుకోలేము కానీ అకాల వర్షాలు, వరదలు, తుఫానుల బారి నుంచి రైతుల్ని రక్షించడం ప్రభుత్వాల బాధ్యతే. ఆరుగాలం కష్టించిన పంట ఫలసాయం అందుకునే దశలో విపత్తుల విధ్వంసానికి రైతుల కష్టార్జితం కళ్ల ముందే నిరుపయోగంగా మారిపోతుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రణాళికా బద్ధంగా ఎదుర్కొని నష్టాలను తగ్గించే దారులను వెతికి శాశ్వతమైన పథకాలను రూపొందించడంలో ప్రభుత్వాలు వెనుకబడి ఉన్నాయి.

రైతుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో లక్షల కోట్ల రూపాయల కేటాయింపులు జరిగినా, అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన మన రాష్ట్రంలోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా, సగటున రోజుకు 30 మంది రైతులు ఆత్మహత్యలతో ప్రాణాలు తీసుకుంటున్నారు. వారిలో అధిక శాతం మంది కౌలు రైతులే. తమకు స్వంతం కాని భూముల్లో వ్యవసాయం చేస్తూ, ఆర్థిక పరమైన, వ్యవస్థాపరమైన ఇబ్బందులను సహిస్తూ, నష్టం వచ్చినా భరిస్తూ, బ్రతుకు బండిని లాగలేక, ఆర్థిక భారం మోయలేక అప్పుల పాలై బాధను దిగమింగలేక జీవితాన్ని అర్ధాంతరంగా అంతం చేసుకుంటున్నారు శ్రమనంతా ధార పోసి పండించిన పంటలకు కనీస మద్ధతు ధర లభించక, తెచ్చిన అప్పులు తీర్చలేక, తినటానికి సరైన తిండి లేక, పిల్లలకు మంచి విద్య అందించ లేక, ఆరోగ్యం పాడైతే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించలేక రైతు ఎంత దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటేనో జీవితాన్ని ముగించాలన్న కఠిన నిర్ణయం తీసుకుంటారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టటం అనివార్యం ఎన్నో కష్టాలు సహించి పంటలు పండించినా గిట్టుబాటు ధర లభించదు, ప్రభుత్వం పట్టించుకోదు, మిల్లర్ల మోసాలు అన్నీ అన్నదాతను నిస్సహాయునిగా మార్చేస్తున్నాయి.

సంస్కరణలు పేరిట చేసిన చట్టాల వల్ల కౌలు రైతుల పరిస్థితి మరింత నిస్తేజంగా తయారైంది. పాత చట్టాలు మార్చి కొత్త చట్టాలు చేసినంత మాత్రాన కౌలు రైతులకు జీవితం మారిపోదు. 1950 నాటి కౌలుదారు హక్కుల చట్టాన్ని మార్చి, 2011 లో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు (Loan Eligibility Cards) ఇవ్వటం ద్వారా పంట రుణాలు, భీమా, నష్ట పరిహారం, సబ్సిడీలు పొందే విధంగా చేశారు ఎక్కడా పట్టించుకున్న దాఖలాలు లేవు. 2019లో ఎల్ఈసీ చట్టాన్ని రద్దు చేసి కొత్తగా 'పంట సాగుదారు హక్కు చట్టం' (Crop Cultivator Rights Card) అనే కొత్త చట్టాన్ని తెచ్చారు.

ఈ చట్టం ప్రకారం భూమి స్వంతదారుడికి, కౌలుదారుడికి మధ్య 11 ఒప్పందం ఉండి తీరాలి. సీసీఆర్సీ కార్డు పొం దిన కౌలు రైతులు, చిన్న, సన్నకారు రైతులతో స్వయం సహాయక సాగు దారుల సంఘాలు అంటే "ఉమ్మడి బాధ్యత బృందాలు"గా (Joint Liability Group) ఏర్పాటు చేసి పొదుపు సంఘాల తరహాలో నడిపించి ఆర్థిక సహాయంగా బ్యాంకు ఋణాలు ఇప్పించాలి అనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. కౌలుదార్లు, చిన్న రైతులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందించాలనే పైకి చెప్తున్నా ఋణాలు ఇప్పించలేదనే నింద, బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకున్నట్లుగా భావించాలి.

ఎన్నో ఆధునిక వ్యవసాయ విధానాలు రైతులకు అందుబాటులో ఉన్నా, వాటికి సంబంధించిన యంత్రాలు, శిక్షణలు, పెట్టుబడులకు అవసరమై ఋణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలి. మార్కెట్ ధరల పై నియంత్రణ, హెచ్చు తగ్గుల నుంచి రైతుకు రక్షణ కల్పిస్తూ, రైతుల ఆదాయం పెరగటానికి దోహదపడాలి. అన్నదాత బాగుంటేనే అందరం బాగుంటాము.

**- టీం నారీస్వరం**

(మొదటిపేజీ తరువాయి)

## మాజీ మంత్రి అనిల్ మాటలు వినీ వినీ ప్రజలు విసుగెత్తిపోయారు

కాలానికి పైగా పూర్తి కాని పెన్నా బ్యారేజీని పూర్తి చేసి ప్రారంభించలేకపోయారని, సీఎం జగన్ వచ్చి ప్రారంభిస్తారని మూడు నెలలకోసారి, పండక్కో తేదీని చెప్తూ కాలయాపన చేసారని, ఈ మాటలు వినీ వినీ నెల్లూరు ప్రజలు విసుగెత్తిపోయారని, ఇప్పుడు మరో మారు ఈ నెలాఖరు లోపు ముఖ్యమంత్రి వచ్చి పెన్నా బ్యారేజీని ప్రారంభిస్తారని కొత్త తేదీని చెప్పారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకుండా విస్మరించి మంత్రిగా పూర్తి స్థాయిలో విఫలమైన అనిల్ ని నెల్లూరు సిటీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలందరూ జనసేన పార్టీకి బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, అది పవనన్న ప్రజాబాటలో తమకు స్పష్టంగా తెలుస్తోందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు వద్దకు వెళ్లాలంటే మహిళలకు భయమేస్తుంది

**చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత**

**చిత్తూరు, (జనస్వరం) :** వైసీపీ నాయకులు వద్దకు వెళ్లాలంటే మహిళలు భయంతో వణికి పోతున్నారని దారం అనిత తెలిపారు. నాయకులంటే అందరికీ ఆదర్శంగా ఉండాలి కానీ వైసీపీ నాయకులు మాత్రం రేపిస్టులు, ఆకతాయిలుగా మారడం సిగ్గుచేటని మండిపడ్డారు. బాధ్యతగల ప్రజా ప్రతినిధిగా ఉండాల్సిన హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ మహిళల పట్ల ప్రవర్తించిన తీరు తీవ్ర అభ్యంతరంగా ఉంది. మహిళలను వేధింపులకు గురిచేసిన మాధవ్ లాంటి నాయకులు పార్లమెంటులో ఉంటే అది సమాజానికి అవమానకరమని తెలిపారు. కనుక అతను పార్లమెంట్లో ఉండే అర్హత



లేదు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాస్ పైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకొని ఉంటే నేడు గోరంట్ల మాధవ్ అలా ప్రవర్తించేవాడు కాదని పేర్కొన్నారు. మూడేళ్లలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కోరుకున్నట్లు అర్ధరాత్రి మహిళలు స్వేచ్ఛగా తిరగడం కాదు కదా పట్టపగలే రోడ్లపైన తిరగలేని భయానక పరిస్థితులు రాష్ట్రంలో ఏర్పడ్డాయి. ఇలాంటి నేరచరిత్ర కలిగిన వారికి ముఖ్యమంత్రి టికెట్లు ఇచ్చి గెలిపించి చట్టసభలకు పంపడం సిగ్గుచేటు. దీనిని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇకనైనా ప్రజాప్రతినిధులు బుద్ధి తెచ్చుకొని ప్రజా సమస్యలపై పోరాడాలి. అలాగే సభ్య సమాజం తలదించుకునేలా న్యూడ్ వీడియో చేసిన గోరంట్ల మాధవ్ ను వెంటనే పదవి తొలగించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## నాగావళి ఎడమ కాలువ సాగునీటి పంట కాలువలను పరిశీలన



**పాలకొండ, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలంలో నాగావళి ఎడమ కాలువ అనుబంధ ఆఫ్టేక్ చానల్ కాలువ గట్టులు కోతకు గురి అవుతున్న సంబంధించిన నీటి పారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు అని జనసేనపార్టీ నాయకులు అన్నారు. ఈ రోజు నాగావళి ఎడమ కాలువ అనుబంధ కాలువలను మత్స పుండరీకం, బి.పి.నాయుడు, జనసేన జాని, కర్నేన సాయి పవన్ లు కంబర, కంబర వలస, నడుకురు గ్రామంలోని సాగునీటి కాలువలను వర్షంలో సైతం పర్యటించి కాలువలను పరిశీలించారు. కొంతమంది రైతుల కలిసి కాలువాల పరిస్థితి గురించి అడగగా గత పది ఏళ్లుగా ఈ కాలువల్లోని మొక్కలు, పూడికతో నిండి ఉన్నాయని, ఉపాధి హామీ పథకంలో బాగుచేయమని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని రైతులు జనసేనపార్టీ నాయకులతో చెప్పారు. ఈ సందర్భంగా మత్స పుండరీకం మాట్లాడుతూ నాగావళి ఎడమ కాలువల అనుబంధ కాలువలకు నీటి సంఘాలు ఉన్నాయి వాటి నిధులు ఏమైనట్టు అని ప్రశ్నించారు. నీటిపారుదల శాఖ అధికారులు నిధురపోతున్నారా ? ప్రతి కాలువకి లష్కర్ లు వుండేవారు, కాలువాలను పరిశీలించి వాటిని బాగుచేసేవారు. ఈ రోజు నీటి పారుదల శాఖలో లాస్కర్ లు లేని పరిస్థితి ఏర్పడింది. సంబంధించిన అధికారులు తక్షణమే ఆఫ్టేక్ చానల్ కాలువలను బాగుచేయాలని జనసేనపార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలిపిల్లి సింహ చలం, వాన మహేష్, ప్రణీత్, మత్స. కృష్ణరావు, వాన మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం

**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం తూముకుంట గ్రామంలో జనసేనపార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కుందుర్పి మండల కమిటీ ఆధ్వర్యంలో తూముకుంట గ్రామంలో దాదాపు 40 క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసుకున్న క్రియాశీలక సభ్యులకు కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇన్సూరెన్స్ పాలసీ వల్ల ప్రమాద బీమా హాస్పిటల్ ఖర్చులకు 50 వేలు వరకు మరణించిన ఎడల 5 లక్షలు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది అని తెలియజేయడం జరిగింది. అలాగే పవన్ కళ్యాణ్ చేసిన రైతుల ఆత్మహత్య కుటుంబాలకు లక్ష చొప్పున మొత్తం 30 కోట్లు రూపాయలు రైతులకు




ఇవ్వడం జరిగిందని తెలియజేయడం జరిగింది. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి 10 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. జనసేన పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని జనసైనికులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, కుందూర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు చలపాడి రమేష్, సెట్టూరు మండల కన్వీనర్ కాంత రాజ్, తూముకుంట గంగాధర్, హనుమంత రాయుడు, మల్లికార్జున, ధనంజయ, వీర మహిళ, షేక్ తార, మమత, కళ్యాణదుర్గం జనసేన నాయకులు వంశీ, జాకీర్, ప్రసన్న, మంజునాథ్, ప్రకాష్, పవన్, మొదలైన జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# ధర్మాన ! పరుగు పందేలు ఆపి పాలనపై దృష్టి పెట్టండి

- **దానగుణం, ప్రజాసేవలో పవన్ కళ్యాణ్‌తో పోటీ పడండి**
- **జనసేనాని వల్లే ఉద్ధానం కిడ్నీ సమస్య ప్రపంచానికి తెలిసింది**
- **తిత్లీ తుపాన్ సమయంలో మీరు ఎక్కడున్నారు?**
- **పవన్ కళ్యాణ్ ఫోటో చూస్తే మీకు ఎందుకు భయం?**
- **మీడియాతో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులు**

**విశాఖపట్నం, (జనస్వరం) :** గడప గడపకూ వెళ్తున్న ప్రజా ప్రతినిధులకు ప్రజల నిలదీతలతో ఎక్కడిలేని కోపం వస్తోందని, దానిని పక్కదారి పట్టించడానికి పవన్ కళ్యాణ్ నాతో నడవగలరా? పరిగెత్తగలరా? అంటూ విచిత్రమైన వ్యాఖ్యలు మంత్రి ధర్మాన ప్రసాదరావు చేస్తున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కోన తాతారావు అన్నారు. ప్రజాసేవలో, ప్రజా సమస్యలపై పోరాటాల్లో పవన్ కళ్యాణ్ తో పోటీ పడితే ప్రజలు హర్షిస్తారు తప్పా! చవకబారు కామెంట్లు చేస్తే ప్రజలు హర్షించరన్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ హైదరాబాద్ లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విశాఖ జిల్లా జనసేన నాయకులు మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో కోన తాతారావుతో పాటు జనసేన నాయకులు సుందరపు విజయ్




కుమార్, పసుపులేటి ఉషా కిరణ్, పీవీఎస్ఎన్ రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోన తాతారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తో నడవడంలో పోటీ పడటం కాదు. సొంత డబ్బును ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు వెచ్చిస్తున్న సేవలో పోటీ పడండి. రూ.2 కోట్లను సైనిక సంక్షేమ నిధికి విరాళంగా ఇచ్చిన ఆయన దేశభక్తిలో పోటీపడండి. మూడేన్నరేళ్ల పాలనలో ప్రజలు ఈ పాలకులను గడగడపకూ ప్రోగ్రాంలో చీత్కరించుకోవడంతో ధర్మాన నోటి నుంచి మతి లేని ఇలాంటి మాటలు వస్తున్నాయి. అభిమానంతో యువకులు పెట్టుకున్న పవన్ కళ్యాణ్ ఫొటోను చూసే మీకు భయమేస్తోంది అంటే మీ పాలనపై మీకే నమ్మకం లేదని అర్థం అవుతుంది. 45 సంవత్సరాల ప్రజా జీవితంలో సీనియర్ గా పేరు తెచ్చుకున్న ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం జిల్లాకు గుర్తుండిపోయేలా చేసిన ఒక్క అభివృద్ధి పని కూడా లేదు. ఉత్తరాంధ్ర ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ ను అడ్డుకోవడంలో పోటీ లేదు. స్థాయికి తగినట్లుగా మాట్లాడే పరిస్థితి లేదు. తరతరాలుగా శ్రీకాకుళం జిల్లాను పట్టి పీడిస్తున్న ఉద్ధానం కిడ్నీ సమస్యను ప్రపంచానికి తెలియచేసిన నాయకుడు పవన్ కళ్యాణ్. ప్రభుత్వాలు చేయాల్సిన పనులను ఆయన చేసి, ఎందరో అంతర్జాతీయ వైద్యులను ఉద్ధానం తీసుకొచ్చారు. అక్కడి ప్రజల ఆరోగ్య సమస్య పట్టని ప్రభుత్వాల నిద్ర వదిలించారు. పోరాట యాత్ర ద్వారా రాష్ట్రంలో ఉన్న ఎన్నో సమస్యలను బయటకు తీసుకొచ్చారు. అలాంటి వ్యక్తిని గౌరవించుకుంటే, మీకు గౌరవం దక్కుతుంది అన్నారు.

**నిజాయతీ లేని వాళ్లకే ఆయన ఫొటో చూస్తే భయం: సుందరపు విజయ్ కుమార్**

జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కటౌట్ చూస్తే నీతి, నిజాయతీ లేని వాళ్లకు భయం. ఈ మధ్యన రాజకీయాల్లోకి వచ్చిన కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు పవన్ కళ్యాణ్ గురించి ఏదో అంటే ఏదో ముఖ్యమంత్రి మెప్పు కోసం అనుకున్నాంగానీ ఎప్పటి నుంచో రాజకీయాల్లో ఉన్న ధర్మాన వంటి వాళ్లు ఇలా మాట్లాడటం ఏ మాత్రం బాగాలేదు. పవన్ కళ్యాణ్ ధర్మాన వంటి పెద్దలకు తగిన గౌరవం ఇస్తారు. నిత్యం ప్రజల్లో ఉండే మా నాయకుడు పరుగులెత్తాల్సిన అవసరం లేదు. ఆయన సేవలు చూసి మీరు పరుగులు పెడుతున్నారు. అందుకే ఆయన చిత్రపటం చూసిన మీకు ఎక్కడ లేని కోసం వస్తోందని అన్నారు.

**తిత్లీ తుపాను సమయంలో ధర్మాన ఎక్కడున్నారు?: పసుపులేటి ఉషాకిరణ్**

విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంఛార్జి పసుపులేటి ఉషా కిరణ్ మాట్లాడుతూ మంత్రి చెబుతున్నట్లుగా పవన్ కళ్యాణ్ వీధుల్లో నడిస్తే సాదాసీదాగా ఉండదు. అదో ప్రభంజనం అవుతుంది. అప్పుడు ఉత్పన్నం అయ్యే శాంతి భద్రతల సమస్యను ఈ ప్రభుత్వం గాలికొదిలేస్తుంది. ధర్మాన ప్రసాదరావు నడిచిన దానికి, పవన్ కళ్యాణ్ నడిచే దానికి చాలా తేడా ఉంటుంది. అది గుర్తుంచుకోండి. గడపగడపకూ వైసీపీ అంటే ప్రజలు ఎక్కడ దగ్గరకు కూడా రానివ్వరో అన్న భయంతో గడపగడపకూ ప్రభుత్వం అని చెప్పుకొని తిరుగుతున్న మీరు కూడా పవన్ కళ్యాణ్ ని విమర్శిచడం విడ్డూరంగా ఉంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వారు స్థాయిని తగ్గించుకునేలా మాట్లాడటం మంచిది కాదు. తిత్లీ తుపాను సమయంలో పవన్ కళ్యాణ్ వారం రోజుల పాటు శ్రీకాకుళంలో ప్రజలకు అండగా నిలబడినపుడు కనీసం ఇంటి గడప కూడా దాటని ధర్మాన ప్రసాదరావు ఇప్పుడు కొత్తగా విమర్శలు చేయడం ఆయన అనుభవానికే తలవంపు. మీకు ఎలాగూ సొంత డబ్బులు సాయం చేయడం రాదు. అలా సాయం చేసే వారిని అభినందించి మీ పెద్దరికం నిలుపుకోండని హితవు పలికారు.

**సీఎం మెప్పు పొందడానికి తిప్పలుపడకండి: పీవీఎస్ఎన్ రాజు**

జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇంఛార్జి పీవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ధర్మాన ప్రసాదరావు వంటి సీనియర్లు ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. విశాఖ విధ్వంసాన్ని, ఉత్తరాంధ్రకు సాగునీరు ఇవ్వకపోవడాన్ని పరిష్కరించలేని పాలకులు దిగజారుడు వ్యాఖ్యలకు దిగుతున్నారు. ఉత్తరాంధ్ర వ్యవసాయం నాశనం అవుతోంది.. యువత నిరుద్యోగంలో ఉన్నారు. పారిశ్రామిక వేత్తలు ఈ ప్రభుత్వ విధానాలు చూసి పారిపోయే పరిస్థితికి వచ్చారు. ఎక్కడా చూసినా, ఏ వ్యవస్థ పరిశీలించినా ఘోరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. వాటిని సీనియర్లుగా పరిష్కరించాల్సిన నేతలు సీఎం మెప్పు కోసం ఏదేదో మాట్లాడుతున్నారు. ఓ రాజకీయ నాయకుడు భారతదేశంలో మొదటిసారి సొంత డబ్బును కష్టాల్లో ఉన్న పేదలకు పంచడం చూసి అందరూ అభినందిస్తున్న తరుణంలో దాన్ని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ఉత్తరాంధ్ర గౌవరం పెంచేలా సీనియర్ మంత్రులు మాట్లాడాలి. సేవ విషయంలో పవన్ కళ్యాణ్ ని అందుకోవడం మీకు సాధ్యం కాదు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సక్రమంగా వినియోగించుకోండని అన్నారు.

# రాబోయేది జనసేన ప్రభుత్వమే

- గూడూరు నియోజకవర్గ జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం
- రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి



**గూడూరు, (జనస్వరం) :** గూడూరు పట్టణంలోని జనసేనపార్టీ కార్యాలయంలో గూడూరు నియోజక వర్గ పరిధిలోని గూడూరు, చిల్లకూరు, వాకాడు, చిట్టమూరు, కోట మండల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమ పాలనపై ప్రజలు విసుగెత్తి ఉన్నారని, రాష్ట్రంలోని యువత, మహిళలు జనసేన పార్టీ పట్ల అభిమానంతో పెద్ద సంఖ్యలో చేరుతు న్నారని రాబోయే ఎన్ని కల్లో జనసేనపార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. పోలింగ్ బూత్ పరిధిలో జనసేన పార్టీ కమిటీలను ఏర్పాటు చేసుకొని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ 17 సంవత్సరాలు పూర్తి అయ్యి 18 వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న యువత చేత ఓటు హక్కు నమోదుచేయించుకునే విధంగా కమిటీ సభ్యులు పని చేయాలని కోరారు. ఈ మేరకు గూడూరు పార్టీ కార్యాలయంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంటికి తీసుకువెళ్లి జనసేనపార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిషోర్, సుధీర్, మున్వర్ బాషా, గూడూరు పట్టణ, రూరల్, కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల జనసేనపార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు ఇంద్రవర్ధన్, నాగార్జున, విష్ణు, భాస్కర్, నవీన్, జమాల్, మనోజ్ కుమార్, వాసు, అక్బర్ బాషా, నవీన్, సుబ్రహ్మణ్యం, కార్తీక్, వంశీ, ఇమ్రాన్, జగదీష్, మోహన్, కోటి, సాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు జనసేన మద్దతు




**ఆదిలాబాద్, (జనస్వరం) :** వీఆర్ఏల సమ్మె నేటికీ 17వ రోజుకు చేరిన సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు మద్దతు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడాన్ని జనసేనపార్టీ తరుపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. నియంత పాలన వల్లనే ముఖ్యమంత్రి దగ్గరకు కూడా వెళ్లకుండా ఎమ్మెల్యేలు, మంత్రులు భయపడటం ఎంత దుర్మార్గం రెవెన్యూ శాఖలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న వీళ్ళ పనిని ప్రభుత్వం గుర్తించకపోవడం వల్ల రెవెన్యూ అధికారులకు పనుల్లో చాలా ఆటంకాలు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. వెంటనే ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## వ్యాపారస్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

**పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట నిర్విరామంగా 84వ రోజున 51వ డివిజన్ స్థానిక సుబేదారుపేటలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వివిధ వృత్తి పనుల వ్యాపారాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో కాలువల్లో నుండి మురుగు తీయకపోవడం ఇబ్బందిగా మారిందని, అది పలు వ్యాపారులపై ప్రతికూలంగా ఏర్పడిందన్నారు. ఎప్పటికప్పుడు పన్నులు కట్టించుకునే నగరపాలక సంస్థ పనితీరు అధ్వాన్నంగా ఉందన్నారు. జనసేన పార్టీకి అవకాశం ఇస్తే ఈ ప్రాంతంలో పరిస్థితులను వ్యాపారస్తులకు అనుకూలంగా తీర్చిదిద్దుతామన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాగానే జనసేన షణ్ముఖ వ్యూహంలో భాగంగా అనేక వ్యాపారాలకు రుణాలిచ్చి ప్రోత్సహిస్తామని, ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని తెలిపారు.

# మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకో

**అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరామి రెడ్డి**



**అనంతపురం, (జనస్వరం) :** జనసేన నాయకుల పట్ల అనవసర వ్యాఖ్యలు చేస్తే ప్రతిఘటిస్తామని జిల్లా ఉపాధ్యక్షులు జయరామి రెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు మీరు అప్పటి ముఖ్యమంత్రి దివం గత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఎలా మాట్లాడారో అందరికీ తెలుసని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల విష యంలో మీరు వ్యవహరించిన తీరు ఇంకా ప్రజలకు గుర్తుంది. కాంగ్రెస్ పిల్ల పార్టీ అయిన వైసీపీలో చేరిన తర్వాత టిడిపి నేతలను ఇప్పుడు ఎలా తిడుతున్నారో మా అందరికీ తెలుసన్నారు. అధికార మదంతో ఉన్న మీ కంటికి అందరూ పిచ్చి పట్టిన పిల్ల వెధవల్లాగా కన బడటంలో తప్పులేదా! వైసిపి అధికారాన్ని త్వరలోనే అంధకారం చేసే బాధ్యత జనసేన కార్యకర్తలు తీసుకున్నా రన్న విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి. స్త్రీల అంటే జనసేన నాయకులకు కార్యకర్తలకు ఎంతో గౌరవం. కనీసం ఇప్పటినుంచైనా మంత్రి రోజా మీ నోటిని అదు పులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది. జనసేన నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడేటప్పుడు అధికార మదంతో నోటికి వచ్చినట్టు హద్దు అదుపు లేకుండా మాట్లాడితే మా జనసేన వీర మహిళలు మీ భరతం పడతారని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

## టమోటా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**అనంతపురం జనసేన నాయకులు**



**అనంతపురం, (జనస్వరం) :** టమోటా పంటకు గిట్టుబాటు ధర లేకుండా రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా అందులో ప్రధానంగా అనంతపురం టమోటా మార్కెట్ మండి వద్ద లక్షల టన్నుల టమోటా వృధాగా ఉన్న పరిస్థితి మీడియా ద్వారా వివిధ రైతులు రైతు సంఘాల ద్వారా ఇప్పటికే మనందరికీ తెలుసు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది కలెక్టర్లు మారిన అనంతపురం జిల్లా మార్కెట్ యార్డ్ మండి టమోటా పంటను గుట్టలు గుట్టలుగా పడివేయడం పరిపాటిగా మారిందని తెలిపారు. అనంతపురం టమోటా మండి నుండి దేశ నలమూలకు ఎగుమతి చేసే పరిస్థితి ఉంది కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. గుట్టలు గుట్టలుగా పారవేసిన టమోటాలను చూసి అక్కడున్న రైతులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చేయాలంటే ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. అలా చేయని పక్షాన జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే జాము, ఊరగాయ, టమోటా జాము, టమోటా ఊరగాయ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు వడ్డే వెంకటేశు, మహేష్, పవన్, రైతులు రామాంజనేయులు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొలునుకొండ - వడ్డేశ్వరం వంతెన రోడ్డును మరమ్మతులు చేపట్టాలి

**తాడేపల్లి జనసేన నాయకులు**



**తాడేపల్లి, (జనస్వరం) :** జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు ఆధ్వర్యంలో రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ తరుపున నిరసన తెలియజేయడం జరిగింది. తదనంతరం జనసేన పార్టీ తాడేపల్లి మండలం అధ్యక్షులు సామల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 12వ తేదీన రాష్ట్రంలో రోడ్ల దుస్థితిని నిరసిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన కార్యక్రమంలో స్వయంగా పవన్ కళ్యాణ్ ఈ రోడ్డుకి శ్రమదానం చేశారు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. మళ్ళీ మా అధినేత పవన్ కళ్యాణ్ డిజిటల్ క్యాంపెనింగ్ మొదలు పెట్టారని తెలిసి హడావిడిగా అప్పటికి అప్పుడు కంటి తుడుపుగా రోడ్డు వేశారు. రెండు నెలల కాల వ్యవధిలోనే ఈ రోడ్డు కుంగిపోయింది. అంటే ప్రభుత్వం ఇటువంటి నాసిరకం రోడ్లతో ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంది. కుంగిపోయిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అలా చేయని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి జడే కోమలి, మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు దాసరి శివ నాగేంద్రం, తాడేపల్లి నాయకులు శెట్టి రామకృష్ణ, తిరుమలశెట్టి శ్రీధర్, ఇప్పటం గ్రామ నాయకులు తిరుమల శెట్టి నరసింహారావు, తాడేపల్లి మండలం ఐటీ విభాగం సభ్యులు శంకర్ శెట్టి కృష్ణ మోహన్, జనసైనికులు షేక్ షఫీ, నీలాద్రి వంశీ, సేలం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరికలు



**ధర్మవరం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని 23 వ వార్డ్ సాయి నగర్ కు చెందిన 30 కుటుంబాలు చేరడం జరిగింది. సాకే మహేష్, తలారి ప్రవీణ్, చెరుకు సాయి, బెస్త శివ, కదిరి బాలాజీ, సాకే యోగేష్, నెమలి హేమంత్ కుమార్, చాకలి గోపి, సాకే ప్రేమ్ కుమార్, కమల సాయి, జూటూరు అఖిల్, అజిషా నూర్ మహమ్మద్, రాగినేని సాయి కిరణ్, ఎట్టి రవితేజ, సాకే మోక్షిత్, గుజ్జల ప్రవీణ్ కుమార్, వల్లెపు మనోహర్, బస్వత్ చరణ్ కుమార్ తదితరులు జనసేనపార్టీ లోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేరూరు శ్రీనివాసులు, కోటికి రామంజి, బండ్ల చంద్రశేఖర్, శీన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో జనసేనపార్టీ రచ్చబండ



**ఇబ్రహీంపట్నం, (జనస్వరం) :** ఉమ్మడి కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు, చిలుకూరు, కాచవరం పంచాయతీ గ్రామాలలో జనసేన పార్టీ అధినేత, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం జనసేన పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి తేజ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రచ్చబండ కార్యక్రమం లో పార్టీ సిద్ధాంతాలను, విధి విధానాలను, పార్టీ ముఖ్య ఉద్దేశాలను మండలంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఇంటింటికి తీసుకెళ్లాలని పార్టీ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో కార్యకర్తలతో జనసేన రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రజలను వారి గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలం లోని ప్రతి ప్రధాన సమస్యలపై జనసేనపార్టీ తరుపున ప్రశ్నిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం ఇంచార్జ్ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ మోహన రావు (గాంధీ) మాట్లాడుతూ జనసేన పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ అని ప్రతి సామాన్యుడికి మేలు జరగాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరి హనుమంతరావు, హరికిషోర్, పురం సురేష్, బాల పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేయాలి



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** మునిరత్నం నగర్ 4వ వీధిలో డ్రైనేజీ పారుదలకు అవకాశం లేకుండా ఇంకుడు గుంట తవ్వి వదిలేయడంతో ఆ ప్రాంతమంతా దుర్గాంధ భరితంగా తయారయ్యి దోమలకి నిలయంగా ఉంది. దీని వల్ల అక్కడి ప్రజలు తరచుగా జబ్బుల బారిన పడుతున్నారు. సుమారు 10 అడుగుల లోతు ఉన్న ఈ ఇంకుడు గుంట అంగన్వాడి బడి ఎదురుగ ఉండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని బయపడుతున్నామని స్థానికులు ఉయ్యాల ప్రవీణ్ కు తెలిపారు. ఆ ప్రాతంలో వీధి దీపాలు కూడా లేకపోవడంతో రాత్రిళ్ళు ఎవరైనా తెలీక ప్రమాదవశాత్తు ఆ ఇంకుడు గుంతలో పడి మరణించే అవకాశం ఉందని అక్కడి ప్రజలు భయపడుతున్నారు. పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవ్వరూ పట్టించుకోవట్లేదని అక్కడి ప్రజలు బాధపడ్డారు. పాలకులు, అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రజల తరపున ఉయ్యాల ప్రవీణ్ కోరారు.

## కంభం మండలంలో పర్యటించిన జనసేన నాయకులు బెల్లంకొండ సాయిబాబు



**కంభం, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా, గిద్దలూరు నియోజకవర్గం, కంభం మండలం పెద్ద నల్లకల్వ గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బెల్లం కొండ సాయిబాబు నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి వెళ్లి గ్రామ సమస్యలు తెలుసుకోవడం జరిగింది. బెల్లంకొండ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జనసేన పార్టీ కౌలు రైతులు 3000 మందిని గుర్తించి ప్రతి కుటుంబానికి ఒక లక్ష రూపాయల చొప్పున ఇవ్వడం జరిగింది. ఈ ఒక్క ప్రకాశం జిల్లాలో 77 మంది కౌలు రైతులకు 77 లక్షల రూపాయలు ఇవ్వటం జరిగిందని గ్రామస్థులకు తెలియపరిచారు. జనసేన పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్లును పంపిణీ

**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం రూరల్ మండల జనసేనపార్టీ అధ్యక్షుడు గంటా రామాంజనేయులు మండలంలోని పాములరాయి గ్రామంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఇంటింటికి తిరిగి క్రియాశీలక కిట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు భీమా చేయించిన గొప్ప పార్టీ జనసేన అని, కష్టపడి పని చేస్తూ పార్టీ కోసం కృషి చేస్తున్న కార్యకర్తలు ప్రమాదవశాత్తూ మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునే విధంగా కళ్యాణ్ వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల భీమా చెక్కు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇలాంటి పేదవారికి అండగా ఉండేందుకు కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.



## కొత్త కార్యాలయాలు నిర్మించుకోలేనప్పుడు కొత్త జిల్లాలుగా విభజించడం ఎందుకు?

### - టిటిడి ఆస్తులన్నిటినీ వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన నాయకులు

**తిరుపతి, (జనస్వరం) :** తిరుపతిలో మెటర్నిటీ హాస్పిటల్ ను మున్సిపల్ కార్యాలయముగా మార్చనున్న వైసిపి ప్రభుత్వం ను, మున్సిపల్, టీటీడీ అధికారులను నిలదీస్తూ జనసేనపార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. తక్షణమే ఇటువంటి చర్యలను ఆపివేయాలని ఈ మెటర్నిటీ హాస్పిటల్ కు ఎంతో పేరు ఉందని జిల్లా నలుమూలల నుంచి పేదవారు ఇక్కడికి వస్తారని వారికి అసౌకర్యం కలగకుండా చూసుకునే బాధ్యత ఈ ప్రభుత్వం పైన సంబంధిత అధికారుల పైన ఉందని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆకేపాటి సుభాషిని, రాజేష్ యాదవ్, బాబ్జి, సుమన్ బాబు, మునస్వామి, వనజమ్మ, పార్థు, అమృత, కీర్తన, లక్ష్మి, బలరాం, ఆనంద్, బాటసారి, మనోజ్, సాయిదేవ్, దిలీప్, హిమవంత్, రమేష్, మరియు రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులతో కలిసి తిరుపతి



జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ మాట్లాడుతూ ఇంకెన్ని టీటీడీ ఆస్తులను ప్రభుత్వ కార్యాలయాలుగా మారుస్తారని, కొత్త కార్యాలయాలు నిర్మించుకోలేనప్పుడు కొత్త జిల్లాలుగా విభజించడం ఎందుకని, టిటిడి ఆస్తులన్నిటినీ వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని, రాయలసీమలోనే ఎంతో ప్రత్యేక పేరుగాంచిన హాస్పిటల్స్ లలో మెటర్నిటీ హాస్పిటల్ ఒకటని, తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా చిత్తూరు జిల్లా, పక్క జిల్లాల నుంచి కూడా ఇక్కడకు పేషెంట్లు వస్తూ ఉంటారని తెలిపారు. అలాంటిది ఈ హాస్పిటల్లో పేషెంట్లు ఉండగానే తిరుపతి నగరపాలకసంస్థ అని బోర్డు పెట్టడం చాలా దారుణం అని తిరుపతిలో ఉన్న ప్రభుత్వ, ప్రజల ఆస్తులే కాకుండా టీటీడీ ఆస్తులను కూడా కాజేస్తున్నారు అనడానికి ఇదే ఒక ఉదాహరణ అని తెలిపారు. ఈ హాస్పిటల్ ను ఇలానే కొనసాగించాలని, ప్రభుత్వ కార్యాలయాలుగా మారిస్తే నగరంలో ట్రాఫిక్ సమస్యలతో సహా అంబులెన్స్‌లకు, అత్యవసర చికిత్సలకు అంతరాయం కలుగుతుంది కాబట్టి, ఈ నిర్ణయాన్ని మార్చుకొని వేరొక చోటకు మున్సిపల్ కార్యాలయమును తరలించాలని, అలకాని పక్షంలో ఇక్కడే కొనసాగిస్తే జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున నిరసన ధర్నాలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదే విధంగా పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ గతంలోను టీటీడీకి సంబంధించిన అతిథి గృహములను ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చారని ఇలానే కొనసాగితే టిటిడి ఆస్తులు ఒక్కటి కూడా మిగలవని, హాస్పిటల్స్ సిబ్బందితో సహా స్థానిక ప్రజలు, పేషెంట్లు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని ఇలాంటి నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేశారు.

## బారా షహీద్ దర్గా రొట్టెల పండగలో పాల్గొన్న నెల్లూరు జనసేన నాయకులు



**నెల్లూరు, (జనస్వరం) :** ఎన్నో సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా భక్తుల కోరికలు తీరుస్తున్న నెల్లూరు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బారా షహీద్ దర్గా రొట్టెల పండగను జనసేన పార్టీ నాయకులు సందర్శించారు. జనసేన పార్టీ, జనసేన నాయకులు గెలిచి అధికారంలోకి రావాలని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా గెలవాలని ఏపీ ప్రజల ఆరోగ్యం శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలెవరూ సుఖసంతోషాలతో లేరని పెరిగిన ధరలు, ఉపాధి లేక, రోడ్లు, ట్రాఫిక్ వంటి అనేక సమస్యలతో రాష్ట్ర ప్రజలందరూ సమస్యలతో సతమతమవుతున్నారు అని, వారి సమస్యలను తీర్చేందుకు జనసేన పార్టీ నాయకులు గెలిచి పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రిగా కావాలని ఎంతోమంది కోర్కెలు తీరుస్తున్న బారాషహీద్ దర్గాలో ఈ రోజు కోరుకున్నామనీ, ప్రజల శ్రేయస్సును కోరి అమరులైన బారాషహీద్ వీరులు మా కోరికను మన్నిస్తారు అనుకుంటున్నాము, ప్రజలందరూ స్వచ్ఛందంగా జనసేన పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని రానున్నది జనసేన ప్రభుత్వమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తో పాటు నగర అధ్యక్షుడు సుజయ్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, మహిళా కన్వీనర్ కోలా విజయలక్ష్మి, మహిళా నాయకురాలు ఆలియా, పాదర్తి సుకన్య, కొండాపురం కస్తూరి, ప్రవళిక, రేవతి, సుధీర్ కలువాయి ఏ ఆర్ రెహమాన్, శ్రీకాంత్, హేమ చంద్ర, సుమంత్, నరేష్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో 'హార్ ఘర్ తిరంగా'

**పాలకొండ, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఆజాధీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా జనసేనపార్టీ నాయకుడు మత్స పుండరీకం 'హార్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహించారు. నడుకూరు గ్రామాల్లో ఇంటి ఇంటికి, ఆలయాలకి, షాపులకు జాతీయ జెండాలు స్వచ్ఛందగా పంపిణీ చేశారు. అనంతరం పుండరీకం మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది ప్రాణత్యాగం చేసారని, వారిఅందరి త్యాగ ఫలమే భారతదేశం స్వాతంత్ర్య దేశంగా అవతరించింది. నాటి స్వాతంత్ర్య ఉద్యమ వీరులకు గుర్తుగా డబ్బై ఐదవ స్వాతంత్ర్య దినోత్సవం - ఆజాధీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపైన జాతీయ జండా రెపరెపలాడలని, భారతదేశం సమైఖ్యత చాటి చెప్పలని, ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయ భావన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలిపిల్లి సింహచలం, చింత గోవర్ధన్, వాన కైలాష్ లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులుపై జరుగుతున్న దాడులు సరికాదు జనసేన నాయకులు జయరాం రెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు పైన జరుగు తున్న దాడులను జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి తీవ్రం గా ఖండించారు. ప్రభుత్వానికి సంబంధించిన సామాజిక వర్గం అన్ని శాఖల్లో పెత్తనం చెలాయిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. మిగిలిన సామాజిక వర్గాలకు చెందిన ఉద్యోగుల పైన వివక్ష చూపిస్తూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ప్రభుత్వ ఉద్యోగులను వేధిస్తున్నారని పేర్కొన్నారు. నంద్యాలలో అధికార పార్టీ సామాజిక వర్గానికి చెందిన వన్ టౌన్ సీఐ, ఏఎస్ఐని కేవలం వీఆర్ఎస్‌కు పంపి, రెండవ పట్టణ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీఐనీ సస్పెండ్ చేయడం నిజం కాదా? నేరం జరిగింది ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లిమిట్స్ కింద కాదా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అనేకమైన హామీలు ఇచ్చారు. హామీలు నెరవేర్చపోవుగా... రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను వేధిస్తూ వారి కుటుంబ సభ్యులను మనోవేదనకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పైన వేధింపులు తక్షణమే ఆపాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేయడం జరిగింది. మరి ముఖ్యంగా కలికిరి జెఎన్టీయూ కాలేజీలో సూపరిండెంట్ పోస్టు లేనప్పటికీ అక్కడికి ఎండీ. నాగభూషణ్ ని ట్రాన్స్ఫర్ చేసి గత రెండేళ్లుగా వేధిస్తున్నారు. నాగభూషణం తన మనోవేదన వ్యక్తపరిస్తే సస్పెండ్ చేయడం నీచమైన హేయమైన చర్య. ఎస్కేయూ యూనివర్సిటీలో ఎంఏ. లక్ష్మణరావు అనే బీసీ లీడర్ ని నిన్నటి రోజు సస్పెండ్ చేయడం దారుణం. అర్హత లేని వ్యక్తికి ఎస్కేయూ యూనివర్సిటీ వీసీ పదవి ఇవ్వడం చాలా హేయమైన చర్య. చాలా శాఖల్లో ప్రభుత్వ సామాజిక వర్గానికి చెందిన అర్హత లేని వ్యక్తులకు ఉన్నత పదవులు కట్టబెట్టడం నిజం కాదా? అని ప్రశ్నించారు. సాక్షాత్తు పోలీస్ శాఖ సంబంధించిన ఉద్యోగుల్ని సస్పెండ్ చేస్తూ కేసులు కట్టి జైలుకు పంపిస్తుంటే సంఘవిద్రోహ శక్తులకు, రౌడీషీటర్లకు పోలీసులు పైన చులకన భావం ఏర్పడి, నంద్యాలలో రౌడీషీటర్లు గత నాలుగు రోజుల కింద పోలీస్ కానిస్టేబుల్ ని వెంటాడి వేటాడి దారుణంగా హత్య చేయడం జరిగింది. ఈ సంఘటన చూసినంక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిపోయిందని అర్థం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగస్తులు పైన వేధిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది, ప్రభుత్వ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు తీర్చలేదని అసహనంతో ఉన్నారు. వైసీపీ నాయకులు అన్ని ప్రభుత్వ శాఖల్లో తలదూరుస్తూ విధులకు ఆటంకం కల్పిస్తూ భౌతిక దాడులు కూడా దిగుతున్నారు. జగనన్న "విష్ యు ఆల్ ది బెస్ట్" ఇండియా టుడే సర్వప్రకా రంగా ఇండియాలోనే మీరే బెస్ట్ సీఎం అంట కదా!! మేమైతే ఇది నమ్మం గానీ!! మీ శ్రేణులకు అయితే ఇది పెద్ద బూస్ట్? మొత్తానికి మీ సభల్లో డ్రామా ఆర్టిస్టులు, డ్రామా సర్వేలు ప్రజల్ని బాగా పంపించే ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులపై జరుగుతున్న అక్రమ దాడుల్ని, అన్యా యాల్ని ఆపకపోతే ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన జనసేన పార్టీ పెద్ద ఎత్తున ఉద్య మం చేసి ప్రభుత్వం మెడలు వంచుతాం అని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

# టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి

**అనంత జిల్లా ఉపాధ్యక్షులు జయరామి రెడ్డి**



**అనంతపురం, (జనస్వరం) :** 2017 పాదయాత్ర లో భాగంగా జగన్మోహన్ రెడ్డి మదనపల్లిలో టమోటా రైతులకు 3000 కోట్లు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి రాయలసీమ ప్రాంతంలో శీతల గిడ్డంగులు ఏర్పాటు చేస్తాం, ఆహార శుద్ధి విభాగం కింద జ్యూస్ తయారుచేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తాం అని హామీలు ఇచ్చి పూర్తిగా మర్చిపోయారని జయరాం పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా టమోటా రైతుకు కిలో టమోటా ధర రూపాయి కూడా లభించడం లేదు. కోత కోయడానికి కూలీల ఖర్చులు మార్కెట్కుకు తేవడానికి రవాణా ఖర్చులు కూడా గిట్టుబాటు కావట్లేదు. టమోటా రైతులంతా ఆరుకాలం కష్టించి, శ్రమించి పండించిన పంటను రోడ్లపైన పారవేసి నిస్సహాయ స్థితిలో ఇంటికి తిరిగి వెళ్ళిపోతున్నారని వాపోయారు. టమోటా రైతులకు మార్కెటింగ్ శాఖ వారు సహకరించట్లేదు, దళారులు, వ్యాపారులు నిట్టనిలువునా ముంచేస్తున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు గొప్పలు చెప్పుకుంటూ, కాకి లెక్కలు చెబుతూ వ్యవసాయ రంగానికి లక్ష 28,000 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్తున్నారు. బడ్జెట్లో 500 కోట్లు కేటాయించాం అని చెప్పారు, ధరల స్థిరీకరణ నిధి 3,000 కోట్లు ఏర్పాటు చేశామని చెపుతున్నారు. సీఎం యాప్ ద్వారా సమాచారం సేకరించి రైతులకు ఎప్పటిక ప్పుడు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటున్నాం అని చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డి నీ సూటిగా ప్రశ్నిస్తున్నాం. మీరు కేటాయించిన ఈ డబ్బంతా ఎక్కడ పోయింది? ఈ మధ్యన కేంద్రం మినిస్టర్ కి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసేసాం, సీఎం యాప్ ద్వారా సమాచారం సేకరించి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని గొప్పలు చెప్పారు క్షేత్రస్థాయిలో ఇవన్నీ జరుగుతున్నాయా అని నీకు సూటిగా ప్రశ్నిస్తున్నాం? అని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# రాష్ట్రంలో ప్రజా సమస్యలపై స్పందన లేదు

**జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజా బాట నిర్విరామంగా 87వ రోజున 51వ డివిజన్ దండువారి వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేస్తామంటూ ప్రగల్భాలు పలికిన వైసీపీ నాయకులు నేడు నగర అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసి సమస్యలమయం చేసారని దుయ్యబట్టారు. సీఎం జగన్ రెడ్డి ఒక్కో ఎమ్మెల్యేకి 20 లక్షల రూపాయలు కేటాయించి తమ నియోజకవర్గ పరిధిలోని సచివాలయాల స్థాయిలో సమస్యలను పరిష్కరించమంటే ఆ నిధులను కూడా వైసీపీ ప్రక్కదారి పట్టించే పరిస్థితి నగరంలో కనపడుతోందన్నారు. స్పందన అంటూ ఆడంబరంగా వైసీపీ ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమానికి ఇప్పుడు దిక్కు, దిశా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. జిల్లా కలెక్టరేట్ నుండి వార్డు సచివాలయాల వరకు కుప్పలు తెప్పలుగా స్పందన పిటీషన్లు పరిష్కారం కాకుండా మిగిలిపోవడమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారం పై చిత్తశుద్ధి లేదని, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారాలు లభిస్తాయని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి

**కదిరి జనసేనపార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్**




**కదిరి, (జనస్వరం) :** కదిరి పట్టణం లో వాహనాలు పెరిగిపోవడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడి కదిరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని భైరవ ప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా బస్టాండ్ ప్రాంతం, ఇందిరాగాంధీ కూడలి, జీవిమాను సర్కిల్, హిందూపురం క్రాస్, కోనేరు సర్కిల్, ఇక్బాల్ రోడ్డు, కాలేజ్ సర్కిల్ వంటి ప్రాంతంలో వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలపడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా చిన్న పిల్లలు ద్విచక్ర వాహనాల్లో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నారు. కావున తల్లి తండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పట్టణంలో నెలకొని ఉన్న ట్రాఫిక్ రద్దీ సమస్యకు ఒక పరిష్కార మార్గంగా ప్రధాన కూడళ్లలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కదిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ్మిశెట్టి మధుకి కదిరి నియోజక వర్గం జనసేనపార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కాయల చలపతి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కిన్నెర మహేష్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, ఐటీ వింగ్ కోర్డినేటర్ పొరకల రాజేంద్ర ప్రసాద్, చక్రధర్ బాబు, సాదగల గణేష్, లోకేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు జనసేన చేయూత



**విజయనగరం, (జనస్వరం) :** ఉత్తరాపల్లి గాంధీనగర్ లో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు జనసైనికులు అండగా నిలిచారు. నిత్యావసర సరుకులు, కూరగాయలు, దుస్తులు అందించారు. గ్రామానికి చెందిన పొట్నూరు వెంకట రమణ ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఇంట్లోని మొత్తం సామగ్రి కాలి బూడిదైంది. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు స్పందించారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆపన్నహస్తం అందించారు. నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు అందించారు. ఆపదలో ఉన్న పేదలకు అండగా ఉండాలనే పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వబ్బిన సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొరపల్లి రవికుమార్, మల్లువలస శ్రీను, గాలి అప్పారావు, గోకాడ సూర్యనారాయణ, అరవింద్, ఎర్నిబాబు, జనసైనికులు పాల్గొన్నారు.




జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl